క్లుప్తంగా

స్కాలర్ షిప్‌ల పంపిణీ



స్కాలర్ షిప్ అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ : సరస్వతి పథకం ద్వారా నకిరేకల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్‌లోని వైశ్య భవన్‌లో నిరుపేద వైశ్య విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో ప్రోగాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, ఆ క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి రవి, కార్యదర్శి వజ్రపు సంతోష్‌కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన తైక్వాండో క్రీడాకారులు



బంగారు పతకంతో సాయిప్రియ

చిట్యాల: ఉమ్మడి నల్లగొండ జిల్లా 69వ ఎస్‌జీఎఫ్ తైక్వాండో బాలబాలికల సెలక్షన్‌లో చిట్యాలకు చెందిన పలువురు బాలబాలికలు బంగారు, రజత పతకాలు సాధించినట్లు తైక్వాండో మాస్టర్ పట్టెడ సుధాకర్ ఆదివారం తెలిపారు. నల్లగొండలో జరిగిన ఈ పోటీల్లో అండర్ -14 విభాగంలో చిట్యాలకు చెందిన సిరసనవాడ సాయి ప్రియ బంగారు పతకం, అల్లె రిషీక రజత పతకాలు సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో రాధారపు ప్రణయ్, మణిదీప్ రజత పతకాలు సాధించారు.

నేడు వైద్య శిబిరం

మునుగోడు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక వైద్యులతో సాధారణ జబ్బులకు పరీక్షలు చేసి అవసరమైనవారికి మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్: రిటైర్డు ఉద్యోగుల సంఘం నల్లగొండ మండల కమిటీని ఆదివారం సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా గజవెల్లి సత్యం, కార్యదర్శిగా యాద వాసుదేవ్, కోశాధికారిగా జిల్లా పుల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా గోవింద్ సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎం.శేషారెడ్డి, శ్రీవిద్య, జనరల్ సెక్రటరీగా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రమౌళి, ప్రచార కార్యదర్శిగా భిక్షం ఎన్నికయ్యారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ..

చండూరు : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేముల సైదులు, ప్రధాన కార్యదర్శిగా అండ్లపురి శ్యామ్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

యువ చైతన్య యూత్ ..

చిట్యాల: పట్టణంలోని యువ చైతన్య యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా పుడుగు నరేందర్, ఉపాధ్యక్షుడిగా అక్కనపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శిగా సాయి మణిదీప్, కోశాధికారిగా జడల గణేశ్, గౌరవాధ్యక్షుడిగా జడల ధర్మేష్, సలహాదారులుగా ఆవుల ఆనంద్, కార్యదర్శిగా ఏళ్ళ సిద్దార్థ, సహాయ కార్యదర్శిగా కేమ సాత్విక్, జనగా కార్తీక్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఆవుల ఉదయ్‌లు ఎన్నికయ్యారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి: రేషన్ కార్డు కలిగి ఉన్న అర్హులైన మహిళలు ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సివిల్ సప్లయ్ డీటీ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుతోపాటు ఆధార్‌కార్డు (రేషన్‌కార్డులో ఉన్న వారందరివి), కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ జీరాక్స్, 2 ఫొటోలు (మహిళలవి మాత్రమే) నాంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలన్నారు.

చెరుపల్లి లక్ష్మమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్యాల: పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ నాయకుడు పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, నర్సింహ, అశయ్య, ప్రమీల, మల్లు నాగార్జునరెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

గట్టుప్పల్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రుణమాఫీ ప్రకటించి ఏడాది గడిచినా అమలు చేయడంలేదని, వెంటనే రుణమాఫీ చేయాలని ఆప్కో మాజీ డైరెక్టర్, చండూరు మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారు శ్రీనివాస్, పున్న కిశోర్, హనుమంతు, కర్నాటి అశోక్, గొరిగ సత్తయ్య, ముత్తారెడ్డి, కర్నాటి అబ్బయ్య, కర్నాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ కాల్వలకు మహర్దశ !

- సీసీ లైనింగ్ కోసం రూ.75 కోట్లు మంజూరు
- పూర్తయిన టెండర్ల ప్రక్రియ
- వచ్చే నెలలో పనులు ప్రారంభించే అవకాశం



ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వలో పారుతున్న నీరు



ఆనవాళ్లు కోల్పోతున్న మైనర్ కాల్వ

నకిరేకల్ : ఎస్ఎల్‌బీసీ(ఏఎమ్మార్పీ) కాల్వలకు ఇక మహర్దశ పట్టనుంది. ప్రధాన కాల్వలు కోతకు గురికాకుండా ఉండేందుకు నీటి పారుదల శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. కాల్వలకు ఇరువైపులా సిమెంట్ లైనింగ్ నిర్మించి పరిరక్షించేందుకు ప్రభుత్వం రూ.75 కోట్ల నిధులు మంజూరు చేసింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఏఎమ్మార్పీ కాల్వల్లో కంపచెట్లు, పూడిక పేరుకపోవడంతోపాటు కాల్వల ఆక్రమణలపై సాక్షి దినపత్రిక పలుమార్లు ప్రత్యేక కథనాలు ప్రచురించింది. సంబంధిత శాఖ అధికారుల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టంగూరు మండలం నుంచి నకిరేకల్, కేతేపల్లి మండలాల సరిహద్దు వరకు పారుతున్న ఏఎమ్మార్పీ కాల్వల సిమెంట్ లైనింగ్ కోసం రూ.75 కోట్ల నిధులు మంజూరు చేసింది. అక్టోబర్ మొదటి వారంలో కాల్వలకు సిమెంట్ లైనింగ్ నిర్మాణం పనులు ప్రారంభించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. సిమెంట్ లైనింగ్ నిర్మాణంతో కాల్వల్లో ఇరువైపులా కంపచెట్లు పెరగకుండా, కాల్వ కోతకు గురి కాకుండా నీరు దిగువకు సాఫీగా వెళ్లేందుకు దోహద పడుతుంది.

కాల్వల నిర్మాణం ఇలా..

జిల్లాలో 136 కిలోమీటర్ల పొడవు ప్రవహించే ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నకిరేకల్ మండలం చివరిగా ఉంది. నల్లగొండలోని పానగల్లు ఉదయ సముద్రం నుంచి నకిరేకల్ మండలంలోని నడిగూడెం వద్ద ఉన్న మూసీ రిజర్వాయర్‌లో ఏఎమ్మార్పీ కాల్వ కలుస్తోంది, ఈ కాల్వ చివరి ప్రాంతంగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో మొత్తం 30 వేల ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉంది. డీ-40 నుంచి చివరి డిస్ట్రిబ్యూటరీ డీ-55 వరకు మొత్తం 16 డిస్ట్రిబ్యూటరీల ద్వారా నకిరేకల్ నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఈ కాల్వ నిర్మించారు. ఈ కాల్వ పరిధిలోని చెరువులు, కుంటలను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో సమృద్ధిగా నీరుండి పలు గ్రామాలకు పరోక్షంగా ఉపయోగపడుతోంది.

ఆనవాళ్లు కోల్పోతున్న కాల్వలు..

25 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ (ఏఎమ్మార్పీ) కాల్వలను తవ్వించింది. అప్పట్లో కాల్వల కోసం పెద్ద ఎత్తున భూసేకరణ చేశారు. కాల్వల కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టం పరిహారం కూడా ప్రభుత్వం చెల్లించింది. నలగొండ పానగల్ ఉదయ సముద్రం నుంచి కట్టంగూర్ మండలం అయిటిపాముల చెరువు మీదుగా నకిరేకల్ మండలం సరిహద్దులో ఉన్న మూసీ ప్రాజెక్టు రిజర్వాయర్ వరకు నకిరేకల్, కట్టంగూర్ మండలాల్లో వంద కిలోమీటర్ల పైనే ఏఎమ్మార్పీ కాల్వలు విస్తరించి ఉన్నాయి. ప్రధాన కాలవ్వతోపాటు సమీపంలోని చెరువులు, కుంటలు నింపేందుకు సబ్ కెనాల్స్‌ను నిర్మించారు. కాగా మెయిన్ కాల్వ పక్కన భూములతోపాటు, మైనర్ కాల్వలకు ఇరు వైపులా ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. కాల్వ పక్కనే ఉన్న తమ పట్టా భూముల్లో కలిపి రైతులు సాగు చేసుకుంటున్నారు. చాలా వరకు కాల్వలు ఆనవాళ్లు కోల్పోతున్నాయి. సీసీ లైనింగ్ పూర్తయితే ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చు.

టెండర్ల ప్రక్రియ పూర్తయింది

ఏఎమ్మార్పీ కాల్వల్లో సిమెంట్ లైనింగ్ నిర్మాణం కోసం రాష్ట ప్రభుత్వం రూ.75 కోట్ల నిధులు మంజూరు చేసింది. పనుల కోసం టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. వచ్చే నెల మొదటి వారంలో ఈ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. కట్టంగూరు మండల శివారు నుంచి నకిరేకల్ మండలం మీదుగా కేతేపల్లి మండల శివారు వరకు ఉన్న ఈ కాల్వలకు సిమెంట్ లైనింగ్ నిర్మాణం చేపట్టనున్నాం.

– పాండునాయక్, ఏఈ, నీటిపారుదల శాఖ, నకిరేకల్

ఘనంగా భగత్ సింగ్ జయంతి



నల్లగొండ టౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు



గట్టుప్పల్ : భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలోని ఎన్జీ కాలేజీ మైదానంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేష్ కేక్ కట్ చేసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నలపరాజు సైదులు, గుండాల నరేష్, మారుపాక కిరణ్, సోను రాజేష్, కిరణ్, భరత తరుణ్, చందు, అక్రమ్ సలీం, సైఫ్, అలీఖాన్ మహేష్, శివ, కార్తీక్, రాము, వేణు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి పసుపుల ఏడుకొండలు, సహాయ కార్యదర్శి శివ, ఉపాధ్యక్షుడు పశువుల నవీన్, సీఐటీయూ మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, బుచ్చిరెడ్డి, నరసింహ, చెన్నయ్యపాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం బైక్ యాత్ర



నల్లగొండ: బైక్ యాత్ర చేస్తున్న ప్రభాకర్

నల్లగొండ: గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ బైక్ యాత్ర చేపట్టారు. ఈ యాత్ర ఆదివారం నల్లగొండకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైక్ యాత్ర ప్రారంభించి 7 రోజులైందని, ఇంతవరకు సుమారు 1300 కిలోమీటర్లు బైక్‌పై ప్రయాణించి డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

నకిరేకల్ : గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం సూర్యాపేట జిల్లా వాసి సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ చేపట్టిన రాష్ట్రవ్యాప్త జన చైతన్య బైక్ యాత్ర ఆదివారం నకిరేకల్‌కు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

కేతేపల్లి: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, రాచకొండ ప్రభాకర్ చేపట్టిన బైక్ యాత్ర ఆదివారం కేతేపల్లికి చేరుకుంది. దసరా సెలవులు పూర్తయ్యే వరకు తన బైక్ యాత్ర కొనసాగుతుందని ఆయన తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శాలిగౌరారం: మండల కేంద్రంలోని విజ్ఞానజ్యోతి ఉన్నత పాఠశాల 2002-03 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాడు విద్యాబోధన చేసిన ప్రధానోపాధ్యాయుడు బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, పడాల అంతయ్య, కొడవగంటి సుబ్రహ్మణ్యశర్మ, మద్ది శశిధర్‌రెడ్డి, ఆకుల కృష్ణ, చెవుగాని సత్యనారాయణ, యేశబోయిన అంజయ్య, వేముల సోమయ్య, పులిజాల శ్రీనివాస రావు, ఖజామొయినుద్దీన్, గంట శోభ, మద్ది అరుణలను పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కల్లూరి పరమేశ్, జమ్ము నర్సింహ, సిరందాసు మల్లికార్జున్, మిర్యాల శివప్రసాద్, బొడ్డు నాగరాజు, పంపాటి నాగరాజు, షేక్ హైమత్, ఇప్పలపల్లి నాగరాజు, వడ్లకొండ శంకర్, రాధిక, సంతోషి, శోభ తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రులు



నకిరేకల్ : చందుపట్లలో నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు



నల్లగొండ : చైతన్యనగర్‌లో పూజలో పాల్గొన్న సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి



కట్టంగూర్ : కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

న్యాయశాఖ ఉద్యోగుల సహకార సంఘం వార్షికోత్సవం

రామగిరి (నల్లగొండ): నల్లగొండలోని న్యాయసేవా సదన్ భవన్‌లో ఆదివారం జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార సంఘం వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎం.వీరబాబు, లతీఫ్‌పాషా మాట్లాడుతూ సంఘం వార్షిక ఆడిట్ రిపోర్టును ప్రవేశపెట్టడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆర్థిక సంఘం ఆడిట్ రిపోర్టును ఆమోదించారు. సమావేశంలో నాగుబండి వినోద్‌కుమార్, డి.శ్రీనివాస్, గిరిధర్, అంజయ్య, నాగేందర్, పి.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అలుగుపోస్తున్న చెరువు

కనగల్: మండల కేంద్రంలోని మైల సముద్రం చెరువు నిండి ఆదివారం అలుగు పోస్తోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రైతులు చెరువు అలుగు నీటిలో జలహారతి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కనగల్ ఎస్ఐ కె.రాజీవ్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యాగౌడ్, ఎస్‌కె కరీముల్లా, పోషమల్ల లింగయ్యగౌడ్, యాదయ్యయాదవ్, యాదగిరి, సతీష్, వెంకన్న, నరహరి, శంకర్, సైదులు, పందుల వెంకన్న, వి.పుల్లయ్యలు పాల్గొన్నారు.

హిందువులు ఐక్యత చాటాలి

నకిరేకల్ : దేశంలోని హిందువులంతా తమ ఐక్యతను చాటాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధి దోనూరి రాములు అన్నారు. ఆదివారం నకిరేకల్‌లోని గీతా మందిరంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నకిరేకల్ కండ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాటాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం ప్రతినిధి నూకల మల్లేశం, నకిరేకల్ ప్రతినిధులు పిల్ల కృష్ణ, సూరపల్లి అమరేందర్, జొర్రిగల వెంకటేశ్వర్లు, దాసరి శంకర్, బ్రహ్మదేవర రవిశంకర్, పల్స శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జయశ్రీని అభినందించిన మంత్రి కోమటిరెడ్డి

చిట్యాల: మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి జయశ్రీ మదర్ డెయిరీ డైరెక్టర్‌గా ఎన్నికయింది. ఆదివారం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జరిగిన ఓ కార్యక్రమంలో జయశ్రీని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి, పోకల దేవదాసు, ఇబ్రహీం పాల్గొన్నారు.



జయశ్రీని అభినందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండల ఎంపీటీసీ అభ్యర్థుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నల్లగొండ మండలంలో మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందులో ఎస్సీ-3, బీసీ- 6, జనరల్-4 స్థానాలను కేటాయించారు. ఇందులో మహిళలకు 6, మిగతా 7 స్థానాలు ఇతరులకు కేటాయించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు రెండు కూడా బీసీ మహిళకు కేటాయించారు. కాగా మండలంలో ఎస్టీ అభ్యర్థులకు ఒక్క స్థానం కూడా లేదు.

ఎంపీటీసీ రిజర్వేషన్‌ల వివరాలు..

అన్నెపర్తి (ఎస్సీ జనరల్), కొత్తపల్లి (ఎస్సీ మహిళ), పెద్ద సూరారం (ఎస్సీ జనరల్), అప్పాజీపేట (బీసీ జనరల్), కుదావన్‌పూర్ (బీసీ మహిళ), ముషంపల్లి (బీసీ జనరల్), మేళ్ల దుప్పలపల్లి (బీసీ మహిళ), కంచనపల్లి (బీసీ మహిళ), దండెంపల్లి (బీసీ జనరల్), వెలుగుపల్లి (జనరల్), నర్సింగ్‌బట్ల (జనరల్ మహిళ), చందనపల్లి (జనరల్), ఎమ్.దోమలపల్లి (జనరల్) స్థానాలను కేటాయించారు.

సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ వివరాలు..

నల్లగొండ మండలంలో సర్పంచ్‌ల స్థానాలకు కూడా రిజర్వేషన్‌లను అధికారులు ఖరారు చేశారు. నల్లగొండ మండంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో ఎస్సీ-8, బీసీ- 13, జనరల్ 10 కేటగిరీలుగా నిర్ణయించారు. మహిళలకు 15 స్థానల్లో అవకాశం దక్కింది. అన్నారెడ్డిగూడెం, ఖాజీరామారం, పెద్దసూరారం, వెలుగుపల్లి (ఎస్సీ జనరల్), దోనకల్, గుండ్లపల్లి, కంచనపల్లి, రెడ్డి కాలనీ (ఎస్సీ మహిళ)లను కేటాయించారు. అనంతారం, బుద్ధారం, దండెంపల్లి, జీకె అన్నారం, కొత్తపల్లి, మేళ్ల దుప్పలపల్లి, తొరగల్ (బీసీ జనరల్), అన్నెపర్తి, అప్పాజీపేట, కె.కొండారం, కుదావన్‌పూర్, ముషంపల్లి, రసూల్‌పూర (బీసీ మహిళ) కేటగిరీ ఖరారు చేశారు. చందనపల్లి, చెన్నుగూడెం, దీపకుంట, నర్సింగ్‌భట్ల, రాములబండ (జనరల్) కేటాయించగా, చిన్న సూరారం, జి.చెన్నారం, ఎం.దోమలపల్లి, పాతూరు, రంగారెడ్డినగర్ (జనరల్ మహిళ) కేటగిరీకి కేటాయించారు.

శాలిగౌరారం మండలం

శాలిగౌరారం: మండలంలో సర్పంచ్, ఎంపీటీసీల తోపాటూ ఎంపీపీ, జెడ్పీటీసీల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శాలిగౌరారం మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 24 గ్రామపంచాయతీల్లో మహిళలకు 12 గ్రామపంచాయతీలు రిజర్వ్ చేశారు. 13 ఎంపీటీసీ స్థానాలకుగానూ మహిళలకు 6 ఎంపీటీసీ స్థానాలు కేటాయించారు. జెడ్పీటీసీ-బీసీ(జనరల్), ఎంపీపీ-బీసీ(జనరల్) రిజర్వ్ అయ్యాయి.

సర్పంచ్‌ల రిజర్వేషన్లు..

అడ్లూరు-జనరల్(మహిళ), ఆకారం-బీసీ(మహిళ), అంబారిపేట-ఎస్సీ(జనరల్), భైరవునిబండ-ఎస్సీ(జనరల్), బండమీదిగూడెం-జనరల్, చిత్తలూరు-బీసీ(జనరల్), గురుజాల-ఎస్సీ(మహిళ), ఇటుకులపహాడ్-ఎస్సీ(మహిళ), జాలోనిగూడెం-జనరల్, మాధారంకలాన్-ఎస్సీ(మహిళ), మనిమద్దె-ఎస్సీ(జనరల్), ఎన్‌జి కొత్తపల్లి-బీసీ(జనరల్), పెర్కకొండారం-జనరల్(మహిళ), రామగిరి-జనరల్(మహిళ), రామాంజాపురం-బీసీ(మహిళ), శాలిగౌరారం-బీసీ(మహిళ), శాలిలింగోటం-బీసీ(జనరల్), తక్కెళ్ళపహాడ్-బీసీ(జనరల్), తిరుమలరాయునిగూడెం-జనరల్, తుడిమిడి-జనరల్, ఉప్పలంచ-జనరల్(మహిళ), ఊట్కూరు-బీసీ(మహిళ), వల్లాల-బీసీ(మహిళ), వంగమర్తి-బీసీ(జనరల్)కు కేటాయించారు.

ఎంపీటీసీ రిజర్వేషన్లు

మనిమద్దె-బీసీ(జనరల్), గురుజాల-జనరల్, చిత్తలూరు-బీసీ(మహిళ), శాలిలింగోటం-జనరల్(మహిళ), శాలిగౌరారం-జనరల్, భైరవునిబండ-బీసీ(మహిళ), ఆకారం-బీసీ(జనరల్), వల్లాల-బీసీ(జనరల్), అడ్లూరు-జనరల్(మహిళ), ఊట్కూరు-బీసీ(మహిళ), మాధారంకలాన్-ఎస్సీ(మహిళ), ఇటుకులపహాడ్-ఎస్సీ(జనరల్), పెర్కకొండారం-ఎస్సీ(జనరల్)కు కేటాయించారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని 12 ఎంపీటీసీ, 18 గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల రిజర్వేషన్‌లను ఖరారు చేసినట్లు చిట్యాల ఎంపీడీఓ జయలక్ష్మి ఆదివారం తెలిపారు. ఎంపీపీ జనరల్, జెడ్పీటీసీ జనరల్ కేటాగిరికి రిజర్వుడు అయ్యాయి.

గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు..

బొంగోనిచెర్వు(ఎస్‌సీ జనరల్), తాళ్లవెల్లెంల (ఎస్సీ జనరల్), వట్టిమర్తి(ఎస్సీ మహిళ), ఏపూర్ (బీసీ జనరల్), బోయగుబ్బ(బీసీ జనరల్), గుండ్రాంపల్లి(బీసీ జనరల్), నేరడ(బీసీ జనరల్), పెద్దకాపర్తి(బీసీ మహిళ), సుంకెనపల్లి(బీసీ మహిళ), ఉరుమడ్ల(బీసీ మహిళ), వెంబాయి(బీసీ మహిళ), ఆరెగూడెం(జనరల్), చిన్నకాపర్తి(జనరల్), ఎలికట్టె(జనరల్ మహిళ), పేరేపల్లి(జనరల్ మహిళ), పిట్టంపల్లి(జనరల్ మహిళ), వనిపాకల(జనరల్), వెలిమినేడు(జనరల్)గా కేటాయించారు.

ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇలా..

వనిపాకల(ఎస్సీ జనరల్), వెలిమినేడు-1(జనరల్), వెలిమినేడు-2(ఎస్సీ మహిళ), ఉరుమడ్ల (బీసీ మహిళ), పెద్దకాపర్తి(బీసీ జనరల్), ఎలికట్టె (బీసీ మహిళ), సుంకెనపల్లి(బీసీ జనరల్), నేరడ (బీసీ జనరల్), చిన్నకాపర్తి (జనరల్), ఏపూర్(జనరల్ మహిళ), తాళ్లవెల్లెంల (జనరల్ మహిళ), గుండ్రాంపల్లి(జనరల్) కేటాగిరిలో రిజర్వుడు అయ్యాయి.

నార్కట్‌పల్లి మండలంలో..

నార్కట్‌పల్లి : మండలవ్యాప్తంగా సర్పంచ్, ఎంపీటీసీ, స్థానాల రిజర్వేషన్లను సంబంధిత అధికారులు వెల్లడించారు. నార్కట్‌పల్లి మండలంలో 29 గ్రామ పంచాయతీలకుగాను ఎస్సీ 7, బీసీ 12, జనరల్ 10 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్‌లు ఖరారు అయ్యాయి.

సర్పంచ్‌ల రిజర్వేషన్ ఇలా..

అక్కెనపల్లి (జనరల్ మహిళ), అమ్మనబోలు (ఎస్సీ జనరల్), ఏపీ లింగోటం (జనరల్ మహిళ), ఔరవాణి (జనరల్), బాజకుంట(బీసీ జనరల్), బెండల్‌పహాడ్(ఎస్సీ మహిళ), బ్రాహ్మణ వెల్లంల (ఎస్సీ జనరల్), చెర్వుగట్టు (ఎస్సీ జనరల్), చిన్న నారాయణపురం(జనరల్ మహిళ), చిన్నతుమ్మలగూడెం(బీసీ మహిళ), చిప్పలపల్లి(బీసీ జనరల్), చౌడంపల్లి(జనరల్ మహిళ), దాసరిగూడెం(బీసీ జనరల్) గోపలాయపల్లి(బీసీ జనరల్), జువ్విగూడెం(ఎస్సీ జనరల్), కొండపాకగూడెం(బీసీ మహిళ), మాధవ యడవల్లి(బీసీ మహిళ), మాండ్ర (జనరల్), నక్కలపల్లి(జనరల్), నార్కట్‌పల్లి (బీసీ జనరల్), నెమ్మాని(బీసీ మహిళ), పల్లెపహాడ్ (బీసీ మహిళ), పోతినేనిపల్లి(బీసీ మహిళ), శాపెల్లి (ఎస్సీ మహిళ), శేరిబావిగూడెం(జనరల్), తిరుమలగిరి(జనరల్), తొండల్‌వాయి (ఎస్సీ మహిళ), ఎల్లారెడ్డిగూడెం(బీసీ జనరల్), ఏనుగులదోరి (జనరల్ మహిళ)లుగా ఖరారయ్యాయి.

ఎంపీటీసీల వారీగా..

నార్కట్‌పల్లి మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీ-3, బీసీ-6, జనరల్-6 స్థానాలు రిజర్వేషన్‌లు ఖరారయ్యాయి. అమ్మనబోలు (బీసీ మహిళ), పల్లెపహాడ్(జనరల్), అక్కెనపల్లి (జనరల్), నక్కలపల్లి (జనరల్), చిన్నతుమ్మలగూడెం(ఎస్సీ జనరల్), తొండల్‌వాయి(బీసీ జనరల్), నెమ్మాని (బీసీ మహిళ), ఏపీ లింగోటం (బీసీ జనరల్), నార్కట్‌పల్లి-1(జనరల్), నార్కట్‌పల్లి-2 (జనరల్ మహిళ), నార్కట్‌పల్లి-3(బీసీ మహిళ), ఔరవాణి(ఎస్సీ జనరల్), బ్రాహ్మణ వెల్లంల (జనరల్ మహిళ), చెర్వుగట్టు(బీసీ జనరల్), ఎల్లారెడ్డిగూడెం(ఎస్సీ మహిళ) గా కేటాయించారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : కట్టంగూర్ మండల ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్‌లు ఖరారయ్యాయి.

సర్పంచ్ రిజర్వేషన్‌ల వివరాలు..

అయిటిపాముల గ్రామం బీసీ(జనరల్), భాస్కర్లబాయి గ్రామం జనరల్(మహిళ), బొల్లేపల్లి బీసీ(జనరల్), చెర్వుఅన్నారం ఎస్సీ (జనరల్), దుగినవెల్లి (జనరల్), ఈదులూరు బీసీ (మహిళ), ఎరసానిగూడెం బీసీ(జనరల్), గార్లబాయిగూడెం (జనరల్), ఇస్మాయిల్‌పల్లి జనరల్(మహిళ), కలిమెర ఎస్సీ(మహిళ), కట్టంగూర్ జనరల్(మహిళ), కురుమర్తి ఎస్సీ(మహిళ), మల్లారం బీసీ(మహిళ), మునుకుంట్ల ఎస్సీ (జనరల్), ముత్యాలమ్మగూడెం జనరల్(మహిళ), నల్లగుంటబోలు జనరల్, నారెగూడెం జనరల్, పామనగుండ్ల బీసీ (మహిళ), పందెనపల్లి బీసీ(జనరల్), పరడ బీసీ (జనరల్), పిట్టంపల్లి బీసీ(మహిళ), రామచంద్రాపురం ఎస్సీ (జనరల్)గా ఖరారయినట్లు తెలిసింది.

ఎంపీటీసీల రిజర్వేషన్‌ల వివరాలు..

కట్టంగూర్ మండలంలో మొత్తం 13 స్థానాలకు గాను కట్టంగూర్-1 జనరల్ (మహిళ), కట్టంగూర్-2 బీసీ (మహిళ), దుగినవెల్లి జనరల్, అయిటిపాముల-1 జనరల్, అయిటిపాముల-2 ఎస్సీ(జనరల్), ఈదులూరు బీసీ(జనరల్), మునుకుంట్ల ఎస్సీ (మహిళ), పరడ బీసీ (మహిళ), బొల్లేపల్లి బీసీ (మహిళ), కురుమర్తి గ్రామ పంచాయతీ ఎస్సీ (జనరల్), చెర్వుఅన్నారం బీసీ(జనరల్), నారెగూడెం గ్రామపంచాయతీ బీసీ (జనరల్), పిట్టంపల్లి గ్రామానికి జనరల్ (మహిళ) రిజర్వేషన్‌లు ఖరారైనట్లు తెలిసింది.



నల్లగొండ : ఎన్జీ కళాశాల ఆవరణలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ ఉద్యోగులు



అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం జాక్సన్ విల్లెలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నల్లగొండ, సూర్యాపేట జిల్లా వాసులు

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కనగల్: కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం కనగల్‌లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో ఉప్పల గోపాల్, సురగల యాదయ్య, సోమ ముత్యాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

కట్టంగూర్ : శ్రామిక మహిళలు తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ రమా పిలుపునిచ్చారు. ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రంలో జరిగిన శ్రామిక మహిళా జిల్లా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సమాజంలో సంపద సృష్టిలో శ్రామిక మహిళలు గణనీయమైన పాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు మహిళల శ్రమను గుర్తించడంలో, వారికి పనికి తగ్గ వేతనాలు ఇవ్వడంలో వివక్షత చూపుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఎం.ప్రమీల, ఎండీ.సలీం, చింతపల్లి బయ్యన్న, పెంజర్ల సైదులు, రవీందర్, లకపాక రాజు, వెంకటమ్మ, సులోచన, జానకమ్మ, నాగమణి, చంద్రమ్మ పాల్గొన్నారు.